రాగం: ముఖారి

తాళం: ఆది

బ్రహ్మ కడిగిన పాదము

బ్రహ్మము దానె నీ పాదము

1. చెలగి వసుధ గొలిచిన నీ పాదము

బలితల మోపిన పాదము

తలకక గగనము దన్నిన పాదము

బలరిపు గాచిన పాదము

2. కామిని పాపము గడిగిన పాదము

పాము తలనిడిన పాదము

ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము

పామిడి తురగపు పాదము

3. పరమయోగులకు బరిపరివిధముల

పరమొసగెడి నీ పాదము

తిరువేంకటగిరి తిరమనిచూపిన

పరమపదము నీ పాదము